క్లుప్తంగా

ప్రీస్కూల్ వార్షికోత్సవాలు



సిరికొండ: మండలంలోని కొండాపూర్, హుస్సేన్‌నగర్ తదితర గ్రామాల్లోగల అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ వార్షికోత్సవాలను శనివారం నిర్వహించారు. కొండాపూర్‌లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రియదర్శిని మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు అందుతున్న సేవలను వివరించారు. సర్పంచ్ పాడెండ్ల రమేష్, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

మేడే పోస్టర్ల ఆవిష్కరణ



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో మేడే వాల్‌పోస్టర్లను సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు హక్కుల రక్షణ కోసం ఉద్యమించాలని కోరారు. నాయకులు సుద్దపల్లి సంతోష్, సీరడి మనోజ్, శ్రీనివాస్, ఆనంద్, కిషన్ పాల్గొన్నారు.

ధర్పల్లి: మండలంలోని దుబ్బాకలో తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఐఎఫ్‌టీయూ మండల అధ్యక్షురాలు జయమ్మ మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతామని ఆమె పేర్కొన్నారు. కార్మికులు ప్రమీల, జ్యోతి, అక్కవ్వ,రాజ గంగు గంగామణి ,వనిత తదితరులు ఉన్నారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

సిరికొండ: మండలంలోని పోతున్నూర్ గ్రామానికి చెందిన బద్దుల నర్సయ్య అతని కుటుంబ సభ్యులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నర్సింలు శనివారం తెలిపారు. బద్దుల నర్సయ్య ఇంటి ఎదుట శుక్రవారం రాత్రి బద్దుల మధు, బద్దుల కన్నయ్య ఉద్దేశపూర్వకంగా గొడవ పడి క్రికెట్ బ్యాట్‌తో నర్సయ్య తలపై దాడి చేశారని ఎస్సై తెలిపారు. అడ్డు వచ్చిన నర్సయ్య భార్య లక్ష్మీ, కొడుకుపై కూడా దాడి చేశారని తెలిపారు. నర్సయ్య భార్య లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన



జక్రాన్‌పల్లి: మండలంలోని కేశ్‌పల్లిలో వడగళ్ల వానతో దెబ్బతిన్న పంటలను శనివారం ఏవో దేవిక పరిశీలించారు. పంటల నష్టాన్ని అంచనా వేశారు. ఎంపీపీ కుంచాల విమల రాజు, సర్పంచ్ మహేశ్వర్, ఉపసర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీ గంగాధర్, ఏఈవో సుభాష్య, రవి, ప్రశాంత్ ఉన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



ఇందల్వాయి: రూరల్ నియోజకవర్గంలో నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం అందించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ రూరల్ సబ్ డివిజన్ కార్యదర్శి సాయాగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. నాయకులు మురళి, కిషన్,మోహన్,జమున,గంగారాం తదితరులు పాల్గొన్నారు.

సాహితీవేత్తలకు ఘన నివాళి



నిజామాబాద్ సిటీ: ఇటీవల స్వర్గస్తులైన ప్రసిద్ధ సాహితీవేత్తలు ఆచార్య రవ్వా శ్రీహరి, డాక్టర్ గుమ్మన్నగారి బాలశ్రీనివాసమూర్తిలకు ఇందూరు సాహితీలోకం కవులు ఘనంగా నివాళులు అర్పించారు. గీతాభవన్‌లో శనివారం డాక్టర్ కాసర్ల నరేశ్‌రావు నిర్వహణలో వీపీ చందన్ రావు అధ్యక్షతన శ్రీహరి, బాలశ్రీనివాస మూర్తిల సంస్మరణ సభ నిర్వహించారు. సభలో ఆచార్యులు త్రివేణి, లక్ష్మణ చక్రవర్తి, ప్రభాకర్, పలువురు కవులు పాల్గొన్నారు.

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి



సిరికొండ మండల కేంద్రంలో..



ఇందల్వాయి మండల కేంద్రంలో..



డిచ్‌పల్లిలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

డిచ్‌పల్లి/సిరికొండ/జక్రాన్‌పల్లి/ఇందల్వాయి/నిజామాబాద్ సిటీ/మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రభుత్వం వెంటనే తమను క్రమబద్ధీకరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని మండలకేంద్రాల్లో శనివారం సమ్మెను ప్రారంభించారు. ఈసందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాలుగు సంవత్సరాల ప్రొబేషనర్ కాలాన్ని పూర్తి చేసుకున్న తమను క్రమబద్ధీకరించాలన్నారు. అలాగే సీనియర్ అసిస్టెంట్లకు వర్తించే పేస్కేలును అమలు చేయాలన్నారు. ఔట్ సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్న జేపీఎస్‌లనూ రెగ్యులరైజ్ చేయాలన్నారు. సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని పేర్కొన్నారు.



మోపాల్ మండల కేంద్రంలో..



జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో..

పంచాయతీల్లో సేవలు యథాతథం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): జేపీఎస్‌ల సమ్మె కారణంగా గ్రామపంచాయతీల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా అధికార యంత్రాంగం ఆదేశాల మేరకు మండలంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈమేరకు అధికారులు ఉపాధిహామీ, ఐకేపీ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి ఆయా గ్రామపంచాయతీల బాధ్యతలను అప్పగించారు. పంచాయతీల్లో సేవలు యథావిధిగా కొనసాగాలని జిల్లా అధికారులు ఆదేశించారు.

ఇబ్బందులు కలగకుండా చర్యలు..

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఈమేరకు ఐకేపీ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది 15 మందికి తాత్కాలిక బాధ్యతలు అప్పగించాం. ఉపాధి, పంచాయతీ సిబ్బంది తమ విధులను యథావిధిగా కొనసాగిస్తారు. వారు నిత్యం గ్రామాలకు వెళ్లి రోజువారిగా జరిగే పనులను పర్యవేక్షిస్తారు.

–లింగం, ఎంపీడీవో, మోపాల్

యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

- నగరంలో కుచించుకుపోతున్న రోడ్లు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



లక్ష్మీప్రియనగర్-3లో ఓ బిల్డర్ రోడ్డును ఆక్రమించి చేపడుతున్న ఇంటి నిర్మాణం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ముబారక్‌నగర్, లక్ష్మీప్రియనగర్ కాలనీల్లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణాలు చేపట్టకపోవడంతో రోడ్లు కుచించుకుపోతున్నాయి. భవిష్యత్‌లో వీటి వల్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. అయినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు.

దొడ్డిదారిన అనుమతులు..

మున్సిపల్ నిబంధనల ప్రకారం 33 ఫీట్ల రోడ్డు కచ్చితంగా ఉంటేనే అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఈ నిబంధనలను తుంగలో తొక్కి దొడ్డిదారిన అనుమతులు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. 20ఫీట్ల రోడ్డు ఉన్నా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. లక్ష్మీప్రియ నగర్‌కాలనీ, ముబారక్ నగర్, గంగస్థాన్-1 ప్రాంతాలలో ఈ అక్రమ నిర్మాణాల వల్ల రోడ్లన్నీ కుచించుకపోతున్నాయి. బిల్డర్లు ప్లాట్లను కొనుగోలు చేసి, అక్రమ నిర్మాణాలు పూర్తికాగానే అమ్మేస్తున్నారు. కానీ ఇళ్లను కొన్న యాజమానులు రోడ్డు చిన్నదిగా ఉండటంతో ఇబ్బందుల పాలవుతున్నారు. మరల వాటిపై మరో అంతస్తు చేపట్టాలంటే 33 ఫీట్ల రోడ్డు లేకపోవడంతో అనుమతి ఇవ్వడం లేదు. ఇలా సుమారు అనేక ఇల్లు ఇలానే నిర్మితమై ఉన్నాయి. ప్రస్తుతం చాలా చోట్ల మట్టి రోడ్లు మాత్రమే ఉన్నాయి. భవిష్యత్తులో ఇళ్ల నిర్మాణం పూర్తయి జనాభా పెరగడంతో రోడ్ల వల్ల అనేక ఇబ్బందులు తలెత్తనున్నాయి. మరోవైపు విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాను కూడా ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్ స్తంభాలు రోడ్ల పైన వేయడంతో రోడ్లు మరింత చిన్నవిగా మారాయి. మున్సిపల్ అధికారులు ఇకనైనా తనిఖీలు చేపట్టి రోడ్లు తక్కువగా ఉన్న ఇళ్లకు అనుమతులను ఇవ్వకుండా కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

33ఫీట్ల రోడ్డు ఉంటనే ఇళ్లకు అనుమతి లభిస్తుంది. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటాం. బిల్డర్ల వద్ద ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ నిబంధనలకు లోబడి ఉన్న ఇళ్లనే కొనుగోలు చేయాలి.

–కరుణాకర్, టీపీవో, నిజామాబాద్

అన్నదాతలను ఆర్థికంగా ఆదుకోవాలి



మాట్లాడుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్

ఖలీల్‌వాడి: అకాల వర్షాలతో పంట నష్టపోయిన అన్నదాతలకు నష్టపరిహారం చెల్లించి, ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాందేవ్‌వాడ సీపీఎం కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని పంచాలని, ఎస్సీ, ఎస్టీలకు ఇస్తానన్న 3ఎకరాల భూమిని వెంటనే అమలు చేయాలన్నారు. ఇల్లు లేని కూలీలకు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని, లేనిచో వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏశాల గంగాధర్, పెద్ది వెంకట్రాములు, జిల్లా ఉపాధ్యక్షులు లింగం, నర్ర శంకర్, సభ్యులు లక్ష్మి, గోవర్ధన్, కళ, రాజేశ్వరి, సాయిలు పాల్గొన్నారు.

వైద్యశిబిరం ఏర్పాటు అభినందనీయం





నగరంలో మాట్లాడుతున్న బస్వా లక్ష్మీనర్సయ్య.. మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: కుల సంఘాల్లో పేదల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని ఆర్యవైశ్య సంఘంలో శనివారం యువజన సంఘం ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ఉచిత వైద్యశిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల కోసం మున్ముందు మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని, ధన్‌పాల్ లక్ష్మీబాయివిఠల్ గుప్త చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలిపారు. సంఘం పట్టణ అధ్యక్షుడు వీరేశఖర్, యువజన సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి మాశెట్టి లిఖిత్, ధన్‌పాల్ శ్రీనివాస్, రవికుమార్, శ్రీనివాస్, వంశీ, మారుతి, వైద్యులు వినోద్, వినయ్ పాల్గొన్నారు.

సుభాష్‌నగర్: నగరంలోని శివాజీనగర్ దళితవాడలో శనివారం బీజేపీ ఎస్సీ మోర్చా, మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య పాల్గొని, మాట్లాడారు. సమాజంలో దళితులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అన్నిరంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్, సందీప్‌కుమార్, బాలకృష్ణ, రమేష్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

2నుంచి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని షిర్డి సాయికృపానగర్(వినాయక్‌నగర్) లక్ష్మీ నరసింహ స్వామి 16వ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మే 2నుంచి 4వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ క్యాసారం రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు ఆయన శనివారం ఆలయంలో విలేకరులతో మాట్లాడారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలనికోరారు. ఆలయ కమిటి కోశాధికారి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యుడు శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌కు చేరిన కొత్త సీటీస్కాన్ మిషన్



నిజామాబాద్ సిటీ : ఎట్టకేలకు జిల్లా జనరల్ ఆస్పత్రికి సీటీస్కాన్ మిషన్ చేరింది. ఆస్పత్రిలో సిటీస్కాన్‌కు పాడవడంతో నాలుగు నెలలుగా సేవలు నిలిచి పోయాయి. కొత్త సీటీస్కాన్ మిషన్ కోసం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ పలుమార్లు రాష్ట్ర వైద్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నాలుగు నెలల అనంతరం జీజీహెచ్‌కు రూ. 2.16 కోట్ల విలువైన సీటీస్కాన్ మిషన్‌ను పంపారు. దీనిని బిగించేందుకు 10 రోజుల సమయం పట్టనుంది. అనంతరం ఆసుపత్రిలో సిటీస్కాన్ సేవలు ప్రారంభమవుతాయి. అలాగే 12ఏళ్ల క్రితం ఆస్పత్రిలో బిగించిన 100 ఎంఏ ఎక్స్‌రే మిషన్లు కూడా మొరాయిస్తుండగా సూపరింటెండెంట్ అభ్యర్థనతో కొత్తగా 500 ఎంఏ సామర్థ్యం ఉన్న ఎక్స్‌రే మిషన్ కూడా వచ్చింది.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు బాగా చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వాగ్దేవి డిగ్రీ కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ సుజన్‌కుమార్ పేర్కొన్నారు. నగరంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులకు శనివారం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో కళాశాల మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపల్ వెంకట్‌రెడ్డి, దత్తు, రవీంద్రరావు, సంధ్య, హరీష్, జ్యోతి, నీరంజన్, నరేష్, శ్రీహరి పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రెండో వార్డులో పలు బాధిత కుటుంబాలకు శనివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కౌన్సిలర్ ఖాందేష్ సంగీత అందజేశారు. నాయకులు ఖాందేష్ సత్యం, మునిర్, నరేశ్, సాయినాథ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



సిరికొండ: మండలంలోని న్యావనంది గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి మామిడికింది నారాయణ మృతి చెందాడు. దీంతో మృతుడి కుమారుడు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేందర్‌ను శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ పరామర్శించారు. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, సంతోష్, రమేష్, సామేల్ ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

డొంకేశ్వర్/నందిపేట్: డొంకేశ్వర్ మండలంలోని పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం ఎంపీపీ వాకిడి సంతోష్ పంపిణీ చేశారు. సర్పంచులు లోక సత్తెవ్వ, చాయ చందు, ఉప సర్పంచ్ రవి పాల్గొన్నారు. నందిపేట్ మండలంలోని వెల్మల్ లో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను స్థానిక నాయకులు పంపిణీ చేశారు.

ఘనంగా మేయర్ జన్మదిన వేడుకలు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని నీలకంఠేశ్వరాలయం, గోల్ హనుమాన్ ఆలయంలో శనివారం మేయర్ నీతూకిరణ్ జన్మదినం సందర్భంగా మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మేయర్ క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ చిత్రామిశ్రా, ఇంజనీరింగ్ సిబ్బంది, శానిటేషన్, ఇతర మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు. రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి, పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. నాగారం 50క్వార్టర్ చౌరస్తాలో కాలనీ ప్రజలతో గోపాల్ కేక్ కట్ చేసి అన్నదానం ఏర్పాటు చేశారు. మేయర్ మాట్లాడుతూ.. తనకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

వెక్టర్ విద్యార్థుల ప్రతిభ

నిజామాబాద్‌అర్బన్: నగరంలో వెక్టర్ కళాశాల విద్యార్థులకు జేఈఈ మెయిన్స్ ఫలితల్లో ఉత్తమ మార్కులు వచ్చినట్లు కళాశాల డైరెక్టర్ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. హర్షిత్ కులకర్ణి 97.49శాతం మార్కులు, ఆకుల ఆకాష్ 92.25శాతం, మణిదీప్ 92.04 శాతం, అక్షితరెడ్డి 90.82శాతం, సహర్ష 90.64శాతం మార్కులు సాధించినట్లు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,150	వెండి (కిలో)	75,000
22 క్యారెట్స్	57,303		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	క్యాప్సికం	35	50
బెండకాయ	20	40	గాజరుగడ్డ	15	30
జీరకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	20	40	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	40	60	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	20	40
పాలకూర	15	30	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	50			– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	220
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్-1- ఏజెంట్ - 10.15,4.25
పొన్నియిన్ సెల్వన్ భాగం-2-1.15,7.25,10.35
స్క్రీన్-2- రా రా పెనిమిటీ-11.00
విరూపాక్ష -1.25,7.30,10.25
కిస్ కా భాయ్- కిసి కీ జాన్(హిందీ)-4.25
స్క్రీన్-3 - పొన్నియిన్ సెల్వన్ భాగం-2 -10.20,4.30 -ఏజెంట్ -1.30,7.40,10.40
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1- పొన్నియిన్ సెల్వన్ భాగం-2 -12.25,7.00,10.30 -విరూపాక్ష-3.55
స్క్రీన్-2- సిసు(ఇంగ్లీష్) -1.05
ఏజెంట్ - 3.20,6.40,10.00
స్క్రీన్-3-ఈవిల్ డెడ్ రైజ్(ఇంగ్లీష్)-2.35 ,7.10 సిసు(ఇంగ్లీష్) -4.55 -విరూపాక్ష -9.30
స్క్రీన్-4- కిస్ కా భాయ్ - కిస్ కీ జాన్ -(హిందీ) -1.30,4.40,10.05
సిసు(ఇంగ్లీష్) -7.50
దేవి పొన్నియిన్ సెల్వన్ భాగం-2
నటరాజ్ కిసి కా భాయ్-కిసి కీ జాన్(హిందీ)
లలితామహల్ ఏజెంట్
విజయ్ విరూపాక్ష

సంక్షిప్తం

బియ్యం బస్తాల అందజేత



డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ గ్రామంలో స్థానిక యువకులు శనివారం ఇందూరు యువత సేవా సంస్థ మండల కమిటీ ఆధ్వర్యంలో 'ఒక బస్తా బియ్యం దాత- పది మంది ఆకలి కడుపులకు చేయూత' ఛాలెంజ్‌ను స్వీకరించి సంస్థకు బియ్యం బస్తాలు అందజేశారు. ఎస్సై గణేష్, సర్పంచ్ తిరుపతి, వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

నిజామాబాద్‌నాగారం: నగరంలోని గౌతమ్‌నగర్‌కు చెందిన



వృద్ధురాలు కాశబోయిన గీతాబాయికి శనివారం శ్రీలక్ష్మీచేయూత సేవాసంస్థ సభ్యులు రెండు నెలలకు సరిపడా కిరాణ సామగ్రి, ఆస్పత్రి, మందుల ఖర్చుల నిమిత్తం రూ.ఆరు వేలు అందజేశారు. సంస్థ ప్రతినిధులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఆర్థికచేయూత

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు శనివారం అల్యూమిని అసోసియేషన్ తరఫున ఆర్థిక సహాయం అందజేశారు. 10మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రిన్సిపాల్ శ్రీరామ్ కుమార్ చేతుల



మీదుగా అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు బాల నరసింహులు, ప్రధాన కార్యదర్శి తోట రాజశేఖర్, అసోసియేట్ అధ్యక్షులు రమణ తదితరులు పాల్గొన్నారు.

నియామకం..



మాక్లూర్: మండలంలోని ఒడ్డెటపల్లికి చెందిన దుద్దు గంగాధర్‌ను ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ ఉత్తర్వులు అందించినట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ శనివారం తెలిపారు. ఈనెల 25, 26, 27 తేదీల్లో భువనగిరి జిల్లా ఆలేరులో జరిగిన మహాసభలో ఆయనను ఎన్నుకున్నట్టు తెలిపారు.